BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 435 OF 2022
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
P.Ramya & Others ...Opponents
NOTICE
To
O-2 BUCHI SAMMAIAH, S/o. VEERAIAH, Qr.No. D-276, 1st Zone, Mandamarri, Dist. Mancherial.
O-3 MADDELA KIRAN, S/o. M.NARAYANA, H.No. 70-311, II Zone, Mandamarri, Dist. Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 11.03.2024 for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 296 OF 2022
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
T.Teja Kumar & Others ...Opponents
NOTICE
To
O-2 KOMMU VENKATESHWARLU, S/o. BAPU, H.No. 11-54/17, Venunagar, Mdl: Tandur, Dist. Mancherial.
O-3 GADDAM KUMARA SWAMY, S/o. RAMULU, Qr.No.ND-1923, Nagarjuna Colony, CCC, Naspur, Dist. Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 11.03.2024 for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 444 OF 2022
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
T.Teja Kumar & Others ...Opponents
NOTICE
To
O-4 AYILLA RAJASHEKHAR, S/o. A.VENKATI, Qr.No. B-132, Kanakadurga Colony, Ramakrishnapur, Dist. Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 11.03.2024 for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

నిరసనల వెల్లువ..

• కార్మిక వ్యతిరేక విధానాలపై పలు చోట్ల రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 16 : దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, భారత్ బంద్‌లో భాగంగా మంచిర్యాలలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్ర వారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏఐటీయూసీ కార్యాలయం నుంచి మంచిర్యాల రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక సమస్యలు పట్టించుకోకుండా దేశంలో ఉన్నటువంటి ప్రజలను, రైతులను, కార్మికులను, వ్యవసాయ కూలీలను ప్రమాదంలో నెట్టే చట్టాలను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా బీజేపీ విధానాలున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మేకల రామన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాత ప్రకాశ్, గోమాత ప్రకాశ్, శ్రీనివాస్, లాల్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కుమార్, బాపన్న, పోషం, హాస్పిటల్ వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, హాస్టల్ వర్కర్లు, హమాలీ కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి మండలంలో..

కోటపల్లి, ఫిబ్రవరి 16 : మండలంలోని అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు. పర్మినెంట్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ మండల కార్యదర్శి కావెర రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడె లక్ష్మి, సుభద్ర, రాజేశ్వరి, శంకరమ్మ, భారతి, శారద, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ విజయవంతం.

దండేపల్లి, ఫిబ్రవరి16 : దేశ వ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా శుక్రవారం దండేపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. బస్టాండ్ ప్రాంతం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. రైతులు, కార్మికుల సమస్యల పరిష్కరించాలని కూలీలను ప్రమాదంలోకి నెట్టే చట్టాలను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా చేస్తుందన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దినేశ్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు ప్రసన్నకుమారి, తదితరులు ఉన్నారు.

సీఐటీయూ ర్యాలీ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 16: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన భారత్‌బంద్‌లో భాగంగా బెల్లంపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శుక్రవారం పట్టణంలోని బజార్ ఏరియా నుంచి కాంటా చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరకులు, ఇతర ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రమణ, నాగరాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద కేంద్రం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

నస్పూర్, శ్రీరాంపూర్‌లో సమ్మె పాక్షికం

-కేంద్రం దిష్టిబొమ్మ దహనం చేసిన సీఐటీయూ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16 : కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం దేశ వ్యాప్త గ్రామీణ, రైతు, కాంట్రాక్టు కార్మికుల సమ్మె నస్పూర్, శ్రీరాంపూర్‌లో పాక్షికంగా జరిగింది. కొన్ని వ్యాపార సముదాయాలు మినహా అన్ని రంగాలు సమ్మెకు దూరంగా ఉన్నాయి. శ్రీరాంపూర్, నస్పూర్‌లో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ నాయకులు నిరసన ఆందోళనలు చేపట్టారు. శ్రీరాంపూర్ ఏరియా గనులపై ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు జె శంకర్ రావు ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సింగరేణి గనులు సంస్థకు అప్పగించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీసీ కార్నర్ వద్ద సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, కే సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 కోడ్‌లకు తీసుకురావడాన్ని, బొగ్గు గనుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, శ్రీనివాస్, నవీన్, సదానందం, ప్రతాప్, బాలకృష్ణ, మహేందర్, లింగన్న పాల్గొన్నారు. ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు లచ్చన్న, సారయ్య, నవీన్‌రెడ్డి, లచ్చిరెడ్డి, రవీందర్, కౌన్సిలర్లు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కోటపల్లి : నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు

దండేపల్లిలో..

శ్రీరాంపూర్ : ఎస్ఆర్పీ -3పై నిరసన తెలుపుతున్న కార్మికులు

గౌరవం ఇవ్వరు.. కార్యక్రమాలకు పిలువరు

• జడ్పీ సమావేశంలో బీఆర్ఎస్ జడ్పీటీసీల ఆగ్రహం
• పోడియం ఎదుట బైఠాయించి నిరసన

హాజీపూర్, ఫిబ్రవరి 16 : 'కనీస గౌరవం ఇవ్వడం లేదు. అధికారిక కార్యక్రమాలకు పిలువడం లేదు'. అంటూ బీఆర్ఎస్ జడ్పీటీసీలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడియం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశం ప్రారంభం కాగానే.. ఎమ్మెల్యే కార్యక్రమాలకు పిలువడం లేదని, కనీసం ప్రొటోకాల్ పాటించడం లేదని, అధికారులు సైతం అదే బాటలో పోతున్నారని మండిపడ్డారు. దీంతో కలెక్టర్ బదావత్ సంతోష్ జోక్యం చేసుకొని.. ఇకపై అలా జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో సమావేశం కొనసాగింది. 11.30 గంటల దాటినా ఎజెండా కాపీలను సభ్యులకు ఎందుకు ఇవ్వలేదంటూ జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒక్క రోజు ముందే ఇచ్చేవారని జడ్పీ సీఈవోను నిలదీశారు. మరోసారి ఇలా జరగకుండా చూడాలని నూతన జడ్పీ సీఈవో గణపతిని కలెక్టర్ ఆదేశించారు. మొదట వ్యవసాయ శాఖ పురోగతి పై చర్చించాల్సి ఉండగా జిల్లా వ్యవసాయ అధికారి అందుబాటులో లేక పోవడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి పత్తి తీసుకవచ్చి అమ్ముతున్నారని దీనికి మార్కెటింగ్ శాఖ అధికారులు సహకరిస్తున్నారని, జిల్లా రైతుల మద్దతు ధర కంటే 500 రూపాయలు తక్కువ చెల్లిస్తున్నారని ఇదేంటని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ మార్కెటింగ్ శాఖ ఏడీ గజానంద్‌ను నిలదీశారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఏడీ తెలిపారు. లక్షెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య మాట్లాడుతూ రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతు బంధు ఇంకా ఎందుకు ఇవ్వడం లేదని జిల్లా వ్యవసాయ అధికారి కల్పనను ప్రశ్నించారు. హారికల్చర్ అధికారులు అందుబాటులో ఉండడం లేదని తెలిపారు. బెల్లంపల్లిలో మామిడి మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి, నెన్నెల, కన్నెపల్లి మండల జడ్పీటీసీలు కలెక్టర్‌ను కోరారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేయకుండా ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని, కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఫారెస్ట్ చెక్‌పోస్టుల వద్ద వాహనాలకు డబ్బులు వసూలు చేస్తున్నారని, భారీ వాహనాలను రాకుండా అడ్డుకుంటున్నారని జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. గ్రామాల్లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరి చేయడం లేదని, డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోవడం లేదంటూ విద్యుత్ శాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వానకాలానికి సంబంధించిన ధాన్యాన్ని ఇతర జిల్లాల మిల్లులకు పంపారని, ఎంత పంపారనేది లెక్కలు లేవని, ఇందులో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని, విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాహుల్, జడ్పీ సీఈవో గణపతి, కార్యాలయ సూపరింటెండెంట్లు బాలకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

పోడియం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న జడ్పీటీసీ

ఎన్నికలు విధులు పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ బదావత్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 16: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతీలాల్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయ సిబ్బందితో ఎన్నికల విధులు నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లకు లేకుండా చూడాలని సూచించారు. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, వెబ్ కాస్టింగ్ ఇతర వివిధ విభాగాల్లో అధికారులకు విధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఐటీ సంబంధిత అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం చేస్తే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 386 OF 2022
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
K.Kiran Kumar & Others ...Opponents
NOTICE
To
O-6 PEDDAPALLI RAJASHEKAR, S/o. NARSINGA RAO, H.No.4-4-41, Tekula Basthi, Bellampally, Dist. Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 11.03.2024 for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 294 OF 2022
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
I.Srinivas & Others ...Opponents
NOTICE
To
O-3 GADDAM BHOOPAL, S/o. MALLAIAH, Qr.No. ND-2451, Nagarjuna Colony, CCC, Naspur, Dist. Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 11.03.2024 for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

రైలు ఢీకొని ఒకరి మృతి

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 16: మంచిర్యాల పెద్దంపేట రైల్వేస్టేషన్ల మధ్య రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ తెలిపారు. వాటర్ బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకునే వ్యక్తి రైల్వే పట్టాలు దాటుతుండగా బల్లార్ష నుంచి రామగుండం వైపు వెళ్లే రైలు ఢీకొని మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి వయసు 40 నుంచి 45 సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 16: మంచిర్యాల పట్టణంలో గురువారం రాత్రి ఇంటర్ విద్యార్థి శ్రీవర్ధన్ (17) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గోండూగూడ, తుమ్మిడిగూడకు చెందిన శ్రీవర్ధన్ పట్టణంలోని ఇస్లాంపూరలో నివాసముంటూ ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం రాత్రి తన రూమ్‌లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. చదువుపై ఆసక్తి లేకపోవడం, ప్రేమ వ్యవహారం ఆత్మహత్యకు కారణాలున్నట్లు తెలుస్తున్నాయని, మృతుడి తల్లి లేకం అంబుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరివేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

కన్నెపల్లి, ఫిబ్రవరి 16 : భీమిని మండలంలోని బిట్టూరుపల్లి గ్రామానికి చెందిన ఎటుకారి బాపు (65) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 14న ఇంట్లో నుంచి వెళ్లిన బాపు మద్యం మత్తులో గ్రామ సమీపంలోని తన చేను వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదన్నారు. శుక్రవారం మేకల కాపరులు ఆత్మహత్య చేసుకున్న బాపును గుర్తించి సమాచారం అందించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారని, పెద్ద కొడుకు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

• కలెక్టర్ బదావత్ సంతోష్


నల్ల శంకర్ కు మెమొంటో ను అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 16: జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బీ రాహుల్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డితో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాలతో పాటు వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సేవా కార్యక్రమాలతో పాటు అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు ఇతర అనేక కార్యక్రమాలను రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కోసం అవసరమైన నిధులను సమకూర్చుతామని తెఇపారు. సొసైటీకి సంబంధించి ప్రతిపాదించిన బడ్జెట్‌ను ఆమోదించినట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు, అవార్డులు అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి నల్ల కోటమ్మ లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్, కౌన్సిలర్ నల్ల శంకరయ్య వైకుంఠరథాన్ని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి, సొసైటీ ఎన్నికల అధికారి, రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ సభ్యులు జే నర్సయ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, శాశ్వత సభ్యులు, సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్వరీ చర్చి ప్రవీణ్ ఫౌండేషన్‌కు విశిష్ట రక్తదాన సేవా అవార్డు


అవార్డు అందుకుంటున్న కల్వరీ చర్చి ప్రతినిధులు

కాసిపేట, ఫిబ్రవరి 16 : సోమగూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరీ చర్చి ప్రవీణ్ ఫౌండేషన్‌కు రక్తదాన సేవలో విశిష్ట అవార్డు అందుకున్నారు. కల్వరీ చర్చి ప్రవీణ్ ఫౌండేషన్ తరపున అవార్డులను అందుకున్నారు. తలసేమియా రోగుల కోసం కల్వరీ చర్చి పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారూన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం, విశిష్ట రక్తదాన సేవకుగాను రెడ్ క్రాస్ సొసైటీ తరపున ప్రవీణ్ ఫౌండేషన్‌కు బ్లడ్ డోనర్ మోటివేటర్ మెరిట్ ప్రశంసా పత్రం, స్వచ్ఛంద సేవా అవార్డును ప్రకటించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో శుక్రవారం కల్వరీ ప్రతినిధులు శ్రీనివాస్, సామ్యూల్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

సింగరేణి

కాంట్రాక్టు కార్మికుల సమ్మె

ఎస్టీపీపీలో జీఎంకు వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

జైపూర్, ఫిబ్రవరి 16: ఎస్టీపీపీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీఎం బస్విరెడ్డికి ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. ప్రభావిత గ్రామాలు ఎల్కంటి, పెగడపల్లి, గంగిపల్లి గ్రామాల వారిని ఉద్యోగంలో తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి విక్రమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, కార్యదర్శి సాయికృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చిప్పకుర్తి సంపత్, ఎలుక రమేశ్, రిక్కుల సంతోష్ రెడ్డి, సత్యనారాయణ చారి, మల్లేశ్, రిక్కుల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో కార్మిక సంఘాల నిరసన

మందమర్రిలో రాస్తారోకో చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మందమర్రి, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కోల్‌బెల్ట్ రహదారిపై రాస్తారోకో చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు జీఎం కార్యాలయం ఎదుట, ఏరియా స్టోర్, వర్క్‌షాప్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేశ్, ఉపాధ్యక్షుడు భీమనాథుడి సుదర్శన్, సీఐటీయూ నాయకులు దూలం శ్రీనివాస్, ఎస్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

తాండూర్, ఫిబ్రవరి 17 : మండలంలోని బీపీఏ ఓసీపీ–2 వద్ద ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు సంగెం ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీఏ ఓసీపీ–2 పిట్ సెక్రటరీ బూర శ్రీనివాస్, నాయకులు కర్రే శ్రీనివాస్, చల్ల రాజిరెడ్డి, రాఘవరెడ్డి, పార్వతి సత్తయ్య, ఎంపీ వెంకటేశ్, రవిశంకర్, డీపీ నరేశ్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16 : శ్రీరాంపూర్ సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సీసీసీ ముక్కిడి పోచమ్మ ఆలయం వద్ద ఈ నెల 21 నుంచి జరిగే సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం జీఎం బీ సంజీవరెడ్డి, సివిల్ అధికారులు పరిశీలించారు. డీవైజీఎం సివిల్ ఆనంద్‌కుమార్ జీఎంకు ఏర్పాట్ల వివరాలు వివరించారు. జాతరలో భక్తులకు అత్యవసర సేవలు, వైద్య, రెస్క్యూ సేవలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పరిసర ప్రాంతాలను శుభ్రం చేశామని, పరిచామని, తాగు నీరు సౌకర్యం కల్పించామని, టాయిలెట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం కే రఘుకుమార్, ఎస్ఈ మల్లయ్య, సతీశ్‌చక్రవర్తి, సీనియర్ పీవో కాంతారావు, ఆలయ పూజారి రమేశ్ పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పరిశీలన

మందమర్రి, ఫిబ్రవరి 16: మందమర్రి పట్టణంలోని సింగరేణి సిమ్‌టార్స్ భవనంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పనులను శుక్రవారం మందమర్రి ఏరియా జీఎం మనోహర్ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సన్ మేనేజర్ శ్యామ్‌సుందర్, సివిల్ డీజీఎం శ్రీనివాసులు, ఏజీఎం(ఈ అండ్ ఎం) నాగరాజు, ఏరియా వర్క్‌షాప్ ఎస్ఈ అండ్ ఎం నాగరాజు నాయక్, ఎంవీటీసీ మేనేజర్ శంకర్, సిమ్టార్స్ ఎస్వోఎం. విజయ్ కుమార్, సివిల్ ఎస్ఈ జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంను కలిసిన బీఎంఎస్ నాయకులు

జైపూర్, ఫిబ్రవరి 16: ఎస్టీపీపీ కార్మికుల సమస్యలపై శుక్రవారం బీఎంఎస్ ఆల్ ఇండియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ, కాంట్రాక్టు కార్మికుల బోర్డు చైర్మన్ సురేంద్రకుమార్ పాండే శుక్రవారం ఎస్టీపీపీ జీఎం బస్విరెడ్డిని కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర కార్మిక శాఖచే నియమించబడిన అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జైపూర్ పవర్ ప్లాంట్ పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులపై జీత భత్యాలు చెల్లింపులపై అలవెన్సులు, క్యాంటీన్ సదుపాయాలు, ఉద్యోగ సామాజిక భద్రత కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలపైన యాజమాన్యం ప్రతినిధి అయిన జీఎంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ప్రొటెక్షన్ యూనియన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దుస్స భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరి కృష్ణ, ఉపాధ్యక్షుడు చిలుకాని వెంకటేశ్వర్లు, నాయకులు పాత శివ కృష్ణ, మద్దూరి రాజు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈగ సురేందర్, బోడకుంట శ్రీధర్, జాయింట్ సెక్రటరీ అట్ల సుమన్, అట్ల అంజి రెడ్డి, కల్యాణపు సతీశ్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న ఒకరి అరెస్ట్

తాండూర్, ఫిబ్రవరి 16 : గంజాయి రవాణా చేస్తున్న లింగదారి గూడకు జాడి రుక్మాజీని శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న సిబ్బందితో కలిసి లింగదారి గూడా నుంచి తాండూర్ వెళ్లే మార్గంలో పెట్రోలింగ్ నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న రుక్మాజీని తనిఖీ చేయగా 100 గ్రాములు డ్రై గంజాయి లభించింది. విచారించగా ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. తదుపరి విచారణ కోసం తాండూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మందమర్రి, ఫిబ్రవరి 16: అక్రమంగా వ్యాన్‌లో రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మందమర్రి పట్టణంలో రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ లచ్చన్న తెలిపిన వివరాల ప్రకారం..మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో టేకు కనకయ్య చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి శుక్రవారం మందమర్రి పట్టణం నుంచి మహారాష్ట్రకు వ్యాన్‌లో సుమారు 30 క్వింటాళ్ల బియ్యాన్ని లోడ్‌చేసి రవాణా చేస్తుండగా సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందన్నారు. పట్టుబడిన బియ్యాన్ని రవాణా చేస్తున్న కనకయ్యను తదుపరి చర్యల నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.